క్లుప్తంగా

సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

స్టేషన్ మహబూబ్‌నగర్: రియల్ ఎస్టేట్ ఏజంట్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతానని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రం క్రౌన్ గార్డెన్స్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జేఏసీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎల్‌ఆర్‌ఎస్‌ను ఎత్తివేయాలని, జీపీ లేఔట్‌లను వెంటనే ప్రారంభించాలని జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు.

బస్‌స్టాప్ ప్రారంభం..

స్థానిక అప్పన్నపల్లిలో ముడా నిధులు రూ.2.50లక్షలతో నూతనంగా నిర్మించిన బస్‌స్టాప్‌ను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. అదే విధంగా ఆయన మరో బస్‌స్టాప్‌కు శంకుస్థాపన చేశారు. స్థానిక డీఎస్‌ఏ స్టేడియంలో ఉన్న ఫస్ట్ ఫన్ స్విమ్మింగ్ పూల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.

మందకృష్ణకు పద్మశ్రీ రావడం అభినందనీయం

మహబూబ్‌నగర్ రూరల్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగకు పద్మశ్రీ అవార్డు రావడంపై ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తంచేశారు. ఆదివారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ ఉమ్మడి జిల్లా సమన్వయ కర్త బాలరాజు మాట్లాడుతూ మందకృష్ణమాదిగ 40 ఏళ్ల నుంచి ప్రజా జీవితం, 30 ఏళ్ల సామాజిక ఉద్యమాలు నడిపారని గుర్తుచేశారు. నాయకులు శ్రీరాములు, యాదయ్య, కమలాకర్, నరేందర్, గోవింద్, శివ, ఆశన్న, మల్లేష్, శ్రీకాంత్, ప్రవీణ్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగకు పద్మశ్రీ అవార్డు ప్రకటించటంపై ఆదివారం నియోజకవర్గకేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

అఫీషియల్స్ క్రికెట్ టోర్నీ విజేతగా డాక్టర్స్ టీం



జడ్చర్ల టౌన్: గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని రూరల్ సీఐ నాగరాజు గౌడ్ ఆదివారం జడ్చర్ల స్టేడియం మైదానంలో నిర్వహించిన అఫీషియల్ క్రికెట్ టోర్నీ విజేతగా డాక్టర్స్ టీం నిలిచింది. ప్రింట్ మీడియా జట్టుకు రన్నరప్ స్థానం దక్కింది. పోలీస్, న్యాయవాదులు, డాక్టర్స్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మొత్తం ఐదు జట్లు టోర్నీలో పాల్గొన్నాయి. చివరి వరకు ఉత్కంఠ భరితంగా జరిగిన టోర్నీలో ఫైనల్ మ్యాచ్‌లో ప్రింట్ మీడియా జట్టుపై డాక్టర్స్ టీం ఘన విజయం సాధించింది. విజేతలకు డీఎస్పీ వెంకటేశ్వర్లు షీల్డులు అందజేశారు. టోర్నీ నిర్వహించిన రూరల్ సీఐ నాగరాజుగౌడ్‌ను ఆయన ప్రశంసించారు. టౌన్‌సీఐ ఆదిరెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మిడ్జిల్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని జిల్లా వ్యవసాయాధికారి, మండల ప్రత్యేకాధికారి వెంకటేష్ అన్నారు. ఆదివారం మండలంలోని దోనూర్‌లో ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డు లబ్ధిదారులకు పత్రాలను అందేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ సాయిలక్ష్మి, నాయకులు సాయిలు, వెంకటయ్య, గౌస్, సంపత్, నర్సింహులు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులు వినియోగించుకోవాలి

కోయిల్‌కొండ: ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి మధుసూదన్‌గౌడ్, తహసీల్దార్ రాజాగణేష్ అన్నారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలను మండలంలోని అయ్యవారిపల్లిలో లబ్ధిదారులకు అందించి ప్రారంభించారు. ఎంపీడీఓ కాశప్ప, సూపరింటెండెంట్ హరిశ్చంద్రారెడ్డి, ఎంపీవో నజీర్‌హైమద్, పాల్గొన్నారు.

పాఠశాలకు ఫర్నిచర్ అందజేత

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక 15వ వార్డు పరిధిలోని చిన్నదర్‌పల్లి జెడ్పీహెచ్ఎస్‌లో పూర్వ విద్యార్థులు (1985–90 బ్యాచ్) మిత్ర బృందం ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు వారు డ్యూయెల్ డెస్క్ టేబుళ్లు 40, అలాగే ఎయిమ్ ఫర్ సేవ హాస్టల్ విద్యార్థులకు 50 స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. విద్యార్థులు లక్ష్మణ్‌నాయక్, కిరణ్, నాగరాజు, సక్రి, సుశీల, కృష్ణ, రవి, శ్రీను పాల్గొన్నారు.



పీయూలో మాట్లాడుతున్న వీసీ ఆదార్య శ్రీనివాస్



అడ్డాకులలో..



జాతీయ నాయకుల వేషధారణలో న్యూరిషి విద్యార్థులు



బీఎస్ఎన్ఎల్ భవన్‌లోని శ్రీచైతన్య స్కూల్‌లో..

మురిసిన మువ్వన్నెల జెండా

- ఘనంగా గణతంత్ర వేడుకలు
- జాతీయ జెండాను ఆవిష్కరించిన అధికారులు, నాయకులు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



వివిధ వేషధారణలో చిన్నారులు..

సాక్షి నెట్‌వర్క్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వాడవాడలా మువ్వన్నెల జెండా మురిసింది. మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, రాజకీయ పార్టీ ఆఫీసులు, స్కూళ్లు, కళాశాలలు, ఆయా సంఘాలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంతో ప్రతిఒక్కరూ స్వేచ్ఛగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

■ రాజ్యాంగ స్ఫూర్తిని చాటాలని జెడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జెడ్పీ కార్యాలయంపై జాతీయజెండాను ఆవిష్కరించారు. గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పీఆర్ ఈఈ నరేందర్‌రెడ్డి, శ్రీహరి, విజయ్‌కుమార్, రవి ఉన్నారు.

■ మహబూబ్‌నగర్ క్రిస్టియన్‌కాలనీ 48వ వార్డులోని కమ్యూనిటీహాల్ వద్ద గణతంత్ర వేడుకల్లో మాజీ కౌన్సిలర్, డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆర్‌పీ దివ్య, అంగన్‌వాడీ టీచర్లు కళారంజని, సువర్ణ, లలిత, పద్మ, కాంగ్రెస్ నాయకురాలు సి.పూజిత పాల్గొన్నారు. 25వ వార్డులోని కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం చైర్మన్ ఫయాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

■ మహబూబ్‌నగర్‌లోని టీజీఓ కార్యాలయం టీజీఓ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. టీజీఓ కార్యదర్శి వరప్రసాద్, టైటస్‌పాల్, యాదగిరి, శ్రీను, బాలు, సంధ్యా, గంగాధర్ పాల్గొన్నారు. టీఎన్‌జీఓ భవన్‌పై జిల్లా అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ట్రిస్మా అధ్యక్షుడు చెన్నకిష్టన్న, టీఎస్‌జీఓకార్యాదర్శి చంద్రనాయక్, శ్యాంసుందర్‌రెడ్డి, కృష్ణమోహన్, డీటీ దేవేందర్ పాల్గొన్నారు.

■ మహబూబ్‌నగర్ బీఎస్ఎన్ఎల్ భవన్‌లోని శ్రీచైతన్య స్కూల్ తక్షశిల పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషాధారణలో ఆకర్షణీయంగా కనిపించారు. జెండా ఆవిష్కరణ అనంతరం సాంస్కృతిక కార్యక్రమా ల్లో భాగంగా నృత్యాలు చేశారు. ప్రిన్సిపాల్ శ్రీధర్, మనో హర్, డీన్, పాల్గొన్నారు.

■ మహబూబ్‌నగర్‌లోని బాయమ్మతోటలోని న్యూరిషి పాఠశాలలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. వివిధ జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఉపన్యాసం, ఆటపాటలు, నృత్యాల పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు ప్రిన్సిపాల్ వందన బహుమతులు అందజేశారు.



■ మహబూబ్‌నగర్‌లో ఆరో నిజాం మీర్ మహెబూబ్‌అలీఖాన్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎం.ఎ.రహీం జిల్లాకేంద్రంలో జాతీయజెండాను ఆవిష్కరించారు. విధంగా జిల్లా యువజన, క్రీడల కార్యాలయంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. డీవైఎస్‌ఓ శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు.

■ అడ్డాకుల, మూసాపేట మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, జూనియర్ కళాశాల, సహకార సంఘాలు, పశువైద్యశాలలు, పోలీస్‌స్టేషన్లు, వ్యవసాయం, ఐకేపీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.

■ మిడ్జిల్‌లోని తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ కార్యాలయంపై ఎంపీడీఓ సాయిలక్ష్మి, సింగిల్‌విండో కార్యాలయంపైన చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, కళాశాల వద్ద ప్రిన్సిపాల్ తిరుపతయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. నాయకులు గౌస్, సంపత్, వెంకటయ్య, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

■ రాజాపూర్ మండల కేంద్రంతో పాటు పరిధిలోని తిర్మలాపూర్, రాయపల్లి, మల్లేపల్లి, చొక్కంపేట్ గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలపై, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రవి జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. తహసీల్దార్ విద్యాసాగర్, ఎంపీడీఓ మచ్చందర్ తమ కార్యాలయాలపై జాతీయజెండాను ఆవిష్కరించారు.

■ భూత్పూర్ పట్టణం లోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం.ఏ. రహమాన్, ఎంపీడీఓ ఆఫీసులో ఎంపీడీవో ప్రభాకర్, పోలీసు సర్కిల్ కార్యాలయంలో సీఐ రామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎగరవేశారు.

■ మహమ్మదాబాద్ మండలంలోని పోలీస్టేషన్‌పై ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ తిరుపతయ్య ఆయా పాఠశాలల్లో హెచ్‌ఎంలు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికీ చేరాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి చేరాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కలెక్టర్ కార్యాలయంపై జిల్లా అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావు, డీఆర్‌ఓ రవి, ఏఓ శంకర్, ఉద్యోగులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి



మూసాపేటలో..



తక్షశిల పాఠశాలలో..



మహబూబ్‌నగర్ 25వ వార్డులో..



మిడ్జిల్ తహసీల్దార్ కార్యాలయం..



రాజాపూర్ మండల కేంద్రంలో..



నవాబుపేట తహసీల్దార్ కార్యాలయం..



దేవరకద్ర తహసీల్దార్ కార్యాలయం..

పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

స్టేషన్ మహబూబ్‌నగర్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని మహబూబ్‌నగర్ ఫస్ట్ కార్యాలయంలో (నవరత్నాలు) నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే యెన్నం పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. శిక్షణ కేంద్రం ఇన్‌చార్జ్ నిలింగప్ప, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు అందాలి

హన్వాడ: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు. మండలంలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో రాష్ట్రపభుత్వం ప్రత్యేకంగా ప్రారంభించిన నాలుగు ప్రభుత్వ పథకాలను కలెక్టర్ విజయేందిర బోయి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ సంస్థ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్‌తో కలిసి ఎమెల్యే ప్రారంభించారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.



క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

ప్రజల చెంతకే పాలన



బాదేపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ఎన్‌సీసీ విద్యార్థులతో గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

నవాబుపేట/రాజాపూర్ : రాష్ట్రంలో ప్రజల చెంతకే పాలన కొనసాగుతోందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి అన్నారు. రాజాపూర్ మండలంలోని రంగారెడ్డిగూడలో, నవాబుపేట మండలంలోని దేపల్లి గ్రామంలో అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్‌తో కలిసి ఆయన ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు ప్రొసిడింగ్‌లు అందించారు. రాజకీయాలకు తావు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని వివరించారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ జయరాంనాయక్, మార్కెట్ చైర్మన్ లింగం, మైసమ్మ చైర్మన్ జగన్, వెంకటేష్‌గౌడ్, రాంచంద్రయ్య, వాసుయాదవ్ ఉన్నారు.

ఘనంగా గణతంత్ర..

జడ్చర్ల: స్థానిక గాంధీచౌరస్తా వద్ద ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. బాదేపల్లి జెడ్పీహెచ్ఎస్ వద్ద జరిగిన వేడుకల్లో ఎన్‌సీసీ విద్యార్థులతో ఎమ్మెల్యే గౌరవ వందనం స్వీకరించారు. తహసీల్దార్ బ్రహ్మంగౌడ్, ఎంపీడీఓ విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, కోర్టు న్యాయమూర్తి ముద్దసిర్‌అలి, మార్కెట్ చైర్మన్ జ్యోతి, మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, సీఐ ఆదిరెడ్డి, డా.సుకన్య, డా.చంద్రకళ పాల్గొన్నారు.

'ప్రజలను మోసగించిన కాంగ్రెస్'

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసగించిందని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పదవీ కాలం పూర్తిచేసుకున్న బీఆర్ఎస్ కౌన్సిలర్లను ఆయన సన్మానించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్ మున్సిపల్, ముడా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు నర్సింహులు, గంజి వెంకన్న, ఆంజనేయులు, గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు.

భూత్పూర్ : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఓ ఫంక్షన్ హాల్‌లో పదవీకాలం ముగిసిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ల సన్మానం కార్యక్రమం నిర్వహించారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

దేవరకద్ర: మండలంలోని కోయిల్‌సాగర్ గ్రామ జెడ్పీహెచ్ఎస్‌లో ఆదివారం పలు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు జీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రమేశ్, పీఈటీ కనకప్ప, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, కవిత, నాయకులు వెంకటేశ్, కథలయ్య, శ్రీను పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల విరాళం

నవాబుపేట: మండలంలోని కారుకొండ జెడ్పీ పాఠశాలకు 1990–91 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు రూ.2లక్షలు విలువ గల వాటర్ ఫిల్టర్‌ను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం దశరత్‌నాయక్, పూర్వ విద్యార్థులు విక్రమ్, పుష్పశ్రీ,, మల్లమ్మ, నర్సింహులు, రవిశంకర్, సిద్దోటం వెంకటేష్, బాలస్వామి, శ్రీనివాస్, రేవల్లి వెంకటయ్య ఉన్నారు.

హామీలను నెరవేర్చిన ప్రభుత్వం

- పరిగి ఎమ్మెల్యే డా. టీ.రామ్మోహన్‌రెడ్డి.



మహమ్మదాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను నెరవేర్చిందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చిన్నాయపల్లిలో లబ్ధిదారులకు అర్హత పత్రాలను అందజేశారు. గతంలో ఇందిరమ్మ పథకం ద్వారా నిర్మించిన ఇళ్లే ఉన్నాయని చిన్నాయపల్లిలో డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని ఇందిరమ్మ ఇళ్లను కూల్చివేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం చెంచులకు అందరికీ మళ్లీ ఇళ్లు కట్టించి తీరుతామని సూచించారు. ఈ సందర్భంగా చెంచులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఛత్రునాయక్, తహసీల్దార్ తిరుపతయ్య, ఎంపీఓ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

■ గండేడ్ మండలంలోని జానంపల్లిలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమంలో ఆయన ప్రత్యేక అతిథిగా హాజరై అర్హులకు ప్రొసిడింగ్ అందజేశారు.ఎంపీడీఓ దేవన్న, తహశీల్దార్ మాధవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం పాటుపడుతాం



మహబూబ్‌నగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి, నాయకులు

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

స్టేషన్ మహబూబ్‌నగర్: రిపబ్లిక్‌డే స్ఫూర్తితో అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడుతామని డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మధుసూదన్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు వినోద్‌కుమార్, సంజీవ్ ముదిరాజ్, నాయకులు సీజే బెనహర్, చంద్రకుమార్‌గౌడ్, ఎన్‌పీ.వెంకటేశ్, వసంత, బెక్కరి మధుసూదన్‌రెడ్డి, మోహన్ యాదవ్, రాములుయాదవ్, అజ్మత్‌అలీ పాల్గొన్నారు.

● దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

చిన్నచింతకుంట/దేవరకద్ర: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం చిన్నకుంట మండలంలోని దమగ్నాపూరం, కౌకుంట్ల మండలంలోని తిర్మలాపురం, దేవరకద్ర మండలం మీనుగవానిపల్లి, అడ్డాకుల మండలం రాంచంద్రాపురం, మూసాపేట మండల కేంద్రంలో సంక్షేమ పథకాలను ఆయన ప్రారంభించారు. లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.

క్రిటికల్ కేర్ యూనిట్‌కు శంకుస్థాపన

జడ్చర్ల: జడ్చర్ల వంద పడకల ఆసుపత్రి ఆవరణలో ఆదివారం క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణానికి సంబందించి స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణ పనులను నాణ్యతగా సకాలంలో పూర్తిచేయాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ చంద్రకళ పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థికసాయం

దేవరకద్ర: పట్టణానికి చెందిన చంద్రపాల్ గురుస్వామి క్యాన్సర్ వ్యాధితో తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో అయ్యప్పసేవా సమాజం ఆధ్వర్యంలో ఆదివారం రూ. 51వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కరణంరాజు గరుస్వామి, బాల్‌రాజు స్వామి, అంజిగురుస్వామి, చెన్నకేశవరెడ్డి, నరేష్, నవీన్‌గౌడ్, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.